

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్


RNI NO. APTEL/2010/33523

తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 308 ఎడిటర్: కె.యువరాజ్ మంగళవారం 18-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-


వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్ధిక
శుభాకాంక్షలు

## సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి

**- ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, మహిళా సంక్షేమంతో పాటు విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంది**



**హైదరాబాద్, ఆగస్టు 17 (వన్‌నేషన్):** మన బిడ్డలను ప్రపంచంలోనే గొప్ప స్థానాల్లో చూడాలని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నాం. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపాన్ దేశాల్లోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈరోజుల్లో ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. అందుకే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేం దుకు టిమ్స్ ను ప్రతంభించుకున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ కోసం రూ.2700 కోట్లు ఖర్చు చేశాం. సీఎంఆర్ఎఫ్ కోసం రూ. 2526 కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటి వరకు రూ. 5226 కోట్లు పేదల ఆరోగ్యం కోసం ఖర్చు చేశాం. రెండేళ్లలో రూ.21,800 కోట్లు వైద్య ఆరోగ్య శాఖ కోసం ఖర్చు చేశాం. ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరితే.... పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కొత్త ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ప్రయత్నిం చలేదు. టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ ఆసుపత్రికి కేవలం టెంకాయకొట్టి వదిలేశారు. మేం అధికారంలోకి వచ్చాక సనత్ నగర్, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం. ఇవన్నీ పూర్తయితే 10 వేల పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయి. 2027, డిసెంబర్ 9 వరకు ఉస్మానియా, ఎల్బీ నగర్, అల్వాల్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి

4లో




## ఉప్పల్‌లో సరికొత్త షాపింగ్ వండర్..

**- శ్రీలీల చేతుల మీదుగా ఘనంగా ' పీ హెచ్ టి మార్కెట్' గ్రాండ్ ఓపెనింగ్! - ఒకే చోట 210 షాపులు.. హోల్‌సేల్ ధరలకే సరికొత్త డిజైన్లు!**




**ఉప్పల్ /ఆగష్టు 17/వన్ నేషన్ :** పండుగలు, పెళ్లిళ్లు లేదా ప్రత్యేక వేడుక ఏదైనా సరే.. సరికొత్త డిజైన్ల కోసం రకరకాల షాపుల చుట్టూ తిరిగి అలసిపోతున్నారా? ఇకపై ఆ కష్టానికి పూర్తిగా చెక్ పెట్టేయవచ్చు! హైదరాబాద్‌లో ని ఉప్పల్‌లో వస్త్ర, చేనేత మరియు ఆభరణ ప్రియుల కోసం అద్భుతమైన షాపింగ్ గమ్యస్థానం సిద్ధమైంది. ఉప్పల్ మెయిన్ రోడ్డు, బస్టాండ్ ఎదురుగా అత్యం త ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకున్న ' పీ హెచ్ టి మార్కె ట్' (పద్మశాలి,హ్యాండ్లూ మ్స్ , టెక్స్‌టైల్స్ & జ్యువలరీ) గ్రాండ్‌గాప్రారంభమైంది. ప్రముఖ సినీ నటి శ్రీలీల ఈ అద్భుతమైన షాపింగ్ హబ్ ను ముఖ్య అతిథిగా విచ్చే సి అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ వేడుక కు నటి శ్రీలీల ప్రత్యేక ఆకర్ష ణగా నిలవడంతో పాటు, మార్కెట్‌లోని సరికొత్త కలెక్షన్లను పరిశీలించి నిర్వా హకులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో ఇంత భారీ స్థాయిలో వస్త్ర, జ్యువెలరీ షాపింగ్ గమ్య స్థానం ఏర్పాటవడం విని యోగదారులకు నిజంగా గొప్ప వరమని ఆమె కొని యాడారు. బట్టలు కొనుగోలు చేసే ప్రతి ఒక్కరికీ తక్కువ ధరలో అత్యుత్తమ నాణ్యత ఉండాలనేదే ప్రధాన కోరిక. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకునే

4లో




## మేడిపల్లిలో భర్త హత్య కేసు ఛేదన

**నిందితురాలైన భార్య అరెస్ట్**





**మేడ్చల్ /మేడిపల్లి /ఆగస్టు 17/వన్ నేషన్ :** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టిం చిన భర్త హత్య ఉదంతాన్ని పోలీసులు సమర్థవంతంగా ఛేదించారు.భర్తను హత మార్చి, ప్రమాదవశాత్తు చని పోయినట్లు నమ్మించిన భార్యను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించా రు.మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర కాల నీ, పీర్జాదిగూడకు చెందిన సత్యనారాయణ (51), సునీత (44) దంపతులు. ఈ నెల 06వ తేదీన రాత్రి డ్యూటీ ముగించుకుని సత్యనారాయణ మధ్యా హ్నం 12:00 గంటలకు ఇంటికి రాగా, తన రోజు వారీ పని ముగించుకుని భార్య సునీత మధ్యాహ్నం 1:30 గంటలకు ఇంటికి చేరుకుంది. ఆ సమయంలో మృతుడు మద్యం సేవించి ఉండటంతో భార్యాభర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.ఈ గొడవలో భాగం గా సత్యనారాయణ తన భార్యను దూషిస్తూ మానసికంగా వేధించినట్లు దర్యాప్తులో తేలింది. భర్త ప్రవర్తనతో తీవ్ర ఆగ్రహానికి గురైన సునీత.. అతడిని అంతం చేయాలని నిర్ణయిం చుకుంది. పథకం ప్రకారం మృతుడి చేతులు, కాళ్లను చీరతో కట్టేసి, సెంట్రింగ్ కర్రతో తలపై, శరీర భాగాల పై విచక్షణారహితంగా బాదింది. ఈ దాడిలో సత్య నారాయణ తీవ్ర గాయాల తో స్పృహ కోల్పోయాడు. భర్త ను తీవ్రంగా కొట్టిన అనంతరం నిందితురాలు వారి కుమారుడు నికిత్‌కు ఫోన్ చేసి, తండ్రి వాహనం నుండి జారిపడి గాయపడి నట్లు తప్పుడు సమాచారం ఇచ్చింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆయన్ను బోడు ప్పల్‌లోని మెడిస్టార్ ఆసుప త్రికి, అక్కడి వైద్యుల సూచ న మేరకు గాంధీ ఆసుపత్రికి తరలించారు. రాత్రి 10:18 గంటలకు సత్యనారాయణ ను పరీక్షించిన

3లో

## నెక్లెస్ రోడ్డుపై 16 అడుగుల ఎత్తు కాంశ్య విగ్రహం






**హైదరాబాద్, ఆగస్టు 17 (వన్‌నేషన్):** ప్రఖ్యాత శిల్పి డాక్టర్ హోతి బసవరాజ్ మరియు గోశిక సుధాకర్ కటౌట్ ఆర్టిస్ట్ స్ట్రక్చర్ గార్లు కల్పి ఈ శిల్పాన్ని 16 అడుగుల ఎత్తు రెండు టన్నుల బరువు కాన్స విగ్రహం ట్యాంక్బండ్ దగ్గరలోని నెక్లెస్ రోడ్డుపై కొలువు తీరడం జరిగింది ఇది మన ముఖ్యమంత్రివర్యులు వేముల రేవంత్ రెడ్డిచే ప్రారంభించబడినది ఈ శిల్పాన్ని ఆ కళాకారులు రెండు నెలల పాటు వారి సిబ్బందితో ఈ విగ్రహాన్ని పగలు రాత్రులు కష్టపడి తయారు చేయడం జరిగింది. ఇందులో శిల్పాల యొక్క ఆవ భావాలు చాలా అద్భుతంగా తయారు చేయుటలో సప్లికృతమైనారు మరియు వీరికి సహకారం ఇచ్చినటువంటి బీసీ లీడర్ దాసు సురేష్ హెచ్ఎండిఏ సిబ్బంది మరియు తెలంగాణ ప్రముఖ ప్రజా ప్రతినిధులు ఈ విగ్రహం తయారుచేయట్లో ఎంతో సహకరించారు అని చెప్పినారు. వీరి స్వహస్తంలో తో ఈ అద్భుతమైన శిల్పాన్ని తయారు చేయుటలో ఎంతో ఆనందాన్ని పొందామని ఆ ఇద్దరు శిల్పులు చెప్పినారు. మరియు ప్రతి ఒక్క బీసీ నాయకులకు మరియు గవర్నమెంట్ సిబ్బంది హెచ్ఎండిఏ సిబ్బంది వారికి, మంత్రివర్యులకు మరియు తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులకు, తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదములు తెలిపినారు.

## మేడిపల్లిలో ద్విచక్ర వాహనాల చోరీ కేసు ఛేదన

**మైనర్ బాలుడు అరెస్ట్, 4 బైకులు స్వాధీనం...**




**మేడ్చల్ /మేడిపల్లి /ఆగస్టు 17/వన్ నేషన్ :** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్ప డుతున్న మైనర్ బాలుడిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి సుమారు నాలు గు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (SHO) డి. జెలెందర్ రెడ్డి పర్యవేక్షణలో మేడిపల్లి క్రైమ్ టీమ్ ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేసింది. విశ్వసనీయ సమా చారం మేరకు చెంగిచెర్లకు చెందిన 14 సంవత్సరాల మైనర్ బాలుడిని అదుపు లోకి తీసుకుని విచారించగా అసలు విషయాలు వెలుగు లో కి వచ్చాయి.గత ఒక నెల రోజులుగా తన వ్యక్తి గత అవసరాల నిమిత్తం మేడిపల్లి పరిధిలో ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న ట్లు బాలుడు అంగీకరించా డు. ఎవరికీ అనుమానం రాకుండా ఆ బండిలను విక్రయించే ఉద్దేశంతో ఒక బహిరంగ ప్రదేశంలో భద్రప రిచినట్లుతెలిపాడు.బాలుడు ఇచ్చిన సమాచారం మేరకు దాచి పెట్టిన 4 ద్విచక్ర వాహనాల ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చట్టపరమైన నిబంధనల ప్రకారం బాలుడి కి నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యల నిమిత్తం గౌరవ బాల న్యాయ బోర్డు (జూవేనీలే జస్టిస్ బోర్డు ) ఎదుట హాజరుపరిచినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసును విజయవంతం గా ఛేధించి వాహనాలను రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్ ఎస్సై శ్రీను, ఏఎస్ఐ బాలసింగ్, హెచ్‌సీలు సునీల్, రాము, పీసీలు మహిపాల్, వినోద్, హరిబాబు, శివకుమార్ మరియు డబ్ల్యూపీసీ విశాలిలను ఉన్నతాధికా రులు ప్రత్యేకంగా అభినందించారు.

# రత్నాస్ శాలిని ఉమెన్స్ & చైల్డ్ ఆసుపత్రిని ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 17 (వన్ నేషన్): రత్నాస్ శాలిని ఉమెన్స్ & చైల్డ్ హాస్పిటల్ ప్రారంభం..! సంతోష్ నగర్, ఐఎస్. సదన్‌లో గత 35 సంవత్సరాలుగా మెరుగైన మెటర్నిటీ వైద్య సేవలు అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. రత్నాస్ శాలిని హాస్పిటల్, రత్నాస్ శాలిని ఉమెన్స్ & చైల్డ్ హాస్పిటల్‌తో అనుసంధానమై.. అత్యాధునిక వైద్య పరికరాలు, నైపుణ్యం కలిగిన వైద్య బృందంతో 90 పడకల సామర్థ్యంతో కొత్తగా ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఆసుపత్రిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మంత్రి ఆసుపత్రి ప్రాంగణాన్ని కలియతిరిగి పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య పరికరాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక వైద్య పరికరాలతో పాటు నైపుణ్యం కలిగిన వైద్య బృందాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రి నిర్వాహకులను, వైద్యులను మంత్రి అభినందించారు. వైద్య దంపతులు డాక్టర్ ఉషా సుంకర, డాక్టర్ కిషోర్ కుమార్ సుంకర గత 35 సంవత్సరాలుగా వైద్య రంగంలో సేవలు అందిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం డాక్టర్ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రత్నాస్ శాలిని హాస్పిటల్ గ్రూప్‌తో అనుసంధానమై మరింత మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఐఎస్ సదన్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ మహ్మద్ హత ఉల్లా, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధన్యవాదాలు తెలియజేసిన కొంతం హరికిషన్ రెడ్డి

## - ప్రొఫెషనల్ సెల్ కో-కన్వీనర్




ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 17 (వన్ నేషన్): నాపై నమ్మకంతో నన్ను బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ ప్రొఫెషనల్ సెల్ కో-కన్వీనర్‌గా నియమించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి కి, ప్రధాన కార్యదర్శులు భాస్కర్ బండారి కి, యశ్పాల్ గౌడ్ కి, తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కి, కొప్పుల నరసింహారెడ్డి కి, మాజీ కౌన్సిలర్ కళ్లెం రవీందర్ రెడ్డి కి, అలాగే హయత్‌నగర్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులం దరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని, బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజలకు మరింత చేరువగా ఉంటూ నా వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్న అన్నారు.

# షుగర్ మంత్ర రైస్ వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు: దీక్షిత

హైదరాబాద్, ఆగస్టు 17 (వన్‌నేషన్): ఎల్బీనగర్ నియోజకవర్గం అల్కాపురిలోని సాయి నగర్ కాలనీలో లక్కీ రెస్టారెంట్ వెనుక, శాంతి నికేతన్ టాలెంట్ స్కూల్ ఎదురుగా సోమవారం నాడు అంగరంగ వైభవంగా ప్రారంభమైన షుగర్ మంత్ర లో జిఐ రైస్. ఈ సందర్భంగా యజమానురాలు దీక్షిత మాట్లాడుతూ.. షుగర్ మంత్ర రైస్, షుగర్ మంత్ర కాఫీ వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, బీపీ, షుగర్ ఉన్నవాళ్లకి ఈ రైస్ చాలా అద్భుతంగా పనిచేస్తుందని, షుగర్ లెవెల్స్ ని అదుపులో ఉంచుతుందని, కాఫీని మాంక్ ఫ్రూట్ అనే సహజ సిద్ధమైన పండు ద్వారా సహజ షుగర్ ఉపయోగించి కాఫీగా వాడుతారని పేర్కొన్నారు. దీని ఫౌండర్ బోను ప్రసాద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై దృష్టి పెట్టడంతో ఈ రైస్ ని అందుబాటులోకి తేవడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు షుగర్ మంత్ర రైస్, షుగర్ మంత్ర కాఫీని తమ నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ముద్దగౌని రామ్మోహన్ గౌడ్



ఎల్బీనగర్ ప్రతినిధి, వన్ నేషన్,ఆగస్టు 17: బహుజన చక్రవర్తి స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సరూర్ నగర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘ భవనం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర కల్లు గీతా కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ , పిసిసి మాజీ కార్యదర్శి మరియు ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నివాళులు అర్పించిన వారిలో లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందికంటి శ్రీధర్ గౌడ్, జాజుల కిషోర్ గౌడ్,చంద్రమోహన్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,సంపత్ గౌడ్,కిషోర్ గౌడ్ , రవి గౌడ్, దేవేందర్ గౌడ్ తదితరులున్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన టీ.పీ.సీ.సీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్



ఎల్బీనగర్, ఆగస్టు 17 (వన్ నేషన్): బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని ఎల్బీనగర్ నియోజకవర్గం లో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ వివిధ కాలనీలలోని అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్మన్‌ఘాట్‌లోని పోచమ్మ తల్లి ఆలయం, సాహెబ్‌నగర్‌లోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం, హయత్‌నగర్‌లోని పోచమ్మ తల్లి ఆలయం మరియు పెద్దమ్మ తల్లి దేవాలయం, చింతలకుంటలోని పోచమ్మ తల్లి ఆలయాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం మధు యాష్కి గౌడ్ ప్రజలందరికీ బోనాల పర్వదిన శుభాకాం క్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గజ్జి భాస్కర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రమా కాంత్ గుప్తా, కొల్లూరు శ్రీనాథ్ , గణేష్ రెడ్డి, చెన్నగోని రవీందర్, రమేష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేల పాటి రామారావు, పాశం అశోక్ గౌడ్, రంగారెడ్డి జిల్లా వైస్ చైర్మన్ కొండోజు శ్రీనివాస్, ఎల్బీనగర్ అధికార ప్రతి నిధి దాము మహేందర్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ మహేశ్వర్, ముద్దగోని చంద్రకాంత్, ఎరుకల విశ్వనాథ్, పోచబోయిన సురేష్ , రేణు గౌడ్, శశికాంత్ , నందకిషోర్ కోటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారా భాషకు రాజ్యాంగంలోని షెడ్యూల్ స్థానంలో కల్పించాలి



హైదరాబాద్, ఆగస్టు 17 (వన్‌నేషన్): ప్రపంచం లోనే బంజారా భాషకు మాట్లాడే సంచార గిరిజన జాతి వారి జనాభా సంఖ్య 15 కోట్లు ఉంటుందని, బంజారా లిపిని ఉండాలని బంజారా ఆల్ ఇండియా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు పర్యాటక శాఖ మాజీ మంత్రి బంజర భీష్మ అమర్ సింగ్ కోరారు. సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంజారా భాషకు రాజ్యాంగంలోని ఇందు షెడ్యూల్ స్థానంలో కల్పించి లిపి లేదని వాదనకు ఇక ముగింపు పలకాలని కోరారు బంజారా భాష కేబుల్ మాట్లాడుకునే సాధనమే మాత్రమే కాదు బంజారా సమాజం యొక్క చరిత్ర సంస్కృతి సంప్రదాయాలు జానపద పాటలు కథలు సామెతలు ఆచారాలు తరతరాల జీవన అనుభవాలు మోసుకెళ్తున్న సంస్కృతి వారసత్వం అని ఆయన చెప్పారు అని లిపి అభివృద్ధి దిశగా కీలక అడుగు వేస్తుందని ఈ నేపథ్యంలో ఒక కీలకమైన పరిణామం చోటుచేసుకుందని ఆలిండియా బంజారా సేవ సంఘం ఆధ్వర్యంలో ఓ కమిటీ ఏర్పాటు చేసి బంజారా భాషకు ప్రత్యేకమైన స్క్రిప్టును రూపొందించే దిశగా కృషి జరుగుతుందని ఆల్ ఇండియా బంజారా డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్క్రిప్టులు 2026 సంవత్సరంలో విడుదల చేసినందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు కేంద్ర ప్రభుత్వం కూడా బంజారా భాషకు లిపిని గుర్తించి స్క్రిప్టును భాష నిపుణులచే విశ్వవిద్యాలయాలు పరిశోధన సంస్థల పరిశీలన చేయాలని ఆయన కోరారు ఆల్ ఇండియా బంజర లాంగ్వేజ్ డెవలప్మెంట్ అసోసియేషన్ మీ రుక్మిణి భాయ్ అమర వరప్రసాద్ మాట్లాడుతూ బంజర భాష అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి బోధనాంశంగా ప్రవేశపెట్టాలని కోరారు ఎన్నో షెడ్యూల్ స్థానంలో అవకాశం కల్పించి నిర్ణయించిన దేవనాగరి స్క్రిప్ట్ అమల్లో ఉంటుందని సాహిత్య సంఘ దేవనాగరికత చుట్టూ ఆధారంగా బంజర లాంగ్వేజ్ను గుర్తించి కొత్త స్క్రిప్టు వచ్చేవరకు దేవన్న నాగరికత స్క్రిప్టును వాడాలని ఆమె కోరారు ఈ సమావేశంలో రాజేందర్ గురూజీ, నారాయణ నాయక్, కే వీరన్న నాయక్, విల్సన్ నాయక్, భాస్కర్ నాయక్, బహదూర్ సింగ్ నాయక్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రవి శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

# సేవా రత్న పురస్కారంతో వసంత లక్ష్మికి ఘన సత్కారం

హైదరాబాద్, ఆగస్టు 17 (వన్‌నేషన్): స్వర మాధురి సాహితీ సాంస్కృతిక సంస్థ 10వ వార్షికోత్సవం, 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన 'స్వర నృత్య వేడుక' చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గాన సభ మెయిన్ హాల్‌లో ఘనంగా జరిగింది.

సంగీత కళారత్నం, గాన ముగ్ధిక, ప్రముఖ






గాయనీమణి సాయి పావని, స్వర మాధురి సాహితీ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలిగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి చేతుల మీదుగా పలువురికి సేవా రత్న పురస్కారాలు అందజేశారు. శ్రీ సాయి కృప మ్యూజిక్, డాన్స్ అండ్ హాబీ స్కూల్ డైరెక్టర్, వోకల్ ఆర్టిస్ట్ వసంత లక్ష్మిని సేవా రత్న పురస్కారంతో ఘనంగా సత్కరించారు. కళారంగంలో ఆమె అందిస్తున్న సేవలను నిర్వాహకులు అభినందించారు. అనంతరం శ్రీ సాయి కృప మ్యూజిక్, డాన్స్ అండ్ హాబీ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిర్వాహకులు పురస్కారాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పలువురు కళాకారులు, సాహితీవేత్తలు, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే సమాధానాలు చెప్పరా?

**- "ప్రజా సమస్యలపై రాయండి.. అక్రమ నిర్మాణాలపై మమ్మల్ని ప్రశ్నించొద్దు" అన్నట్లు ఏసీపీ వ్యాఖ్యలపై దుమారం - ప్రైవేటు స్థలం అయినా నిబంధనలు వర్తించవా? అధికారుల తీరుపై విచారణకు స్థానికుల డిమాండ్**


Regd. No.
NALLAGANDLA HUDA COLONY RESIDENTIAL WELFARE ASSOCIATION
Contact No.: +91 9948267879, 81799 58118
President: Mantripragada Satyanarayana Rao
HUDA WELFARE ASSOCIATION
HUDA Colony, Nallagandla, Hyderabad - 500019
Date: 01 August 2026
Place: Hyderabad
To
The Commissioner,
Greater Hyderabad Municipal Corporation (GHMC),
Hyderabad.
Subject: Request for immediate action against road and footpath encroachments at HUDA Colony, Nallagandla.
Respected Sir/Madam,
We, on behalf of the HUDA Welfare Association, HUDA Colony, Nallagandla, wish to bring to your kind notice the serious issue of encroachment on the 100 ft. road and footpaths in our locality. The stretch from Mediplex Hospital to Epistemo School Circle, and from Ramky Junction to Ravindra Function Hall, has been increasingly occupied by hotels, illegal sheds, and other unauthorized structures. Vehicles are also being parked on the main road, causing severe traffic congestion and inconvenience to pedestrians, motorists, schoolchildren, senior citizens, and emergency vehicles.
We request your good office to:
1. conduct an immediate inspection of the affected stretches;
2. remove all illegal encroachments from the road margins and footpaths;
3. take action against the unauthorized structures; and
4. ensure proper regulation of parking on the 100 ft. road.
We earnestly request your timely intervention to protect the road for public use and ensure smooth traffic movement. We would also be grateful for an acknowledgement of this representation and an update on the action taken.
Thanking you,
Yours faithfully,
For HUDA Welfare Association, HUDA Colony, Nallagandla, Hyderabad


టీపీఓ. అక్బర్


ఏసీపీ. సురేందర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 17 (వన్‌నేషన్):** నల్లగండ్ల హుడా కాలనీలో నివాస ప్రాంతాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులపై వరుసగా పత్రికా కథనాలు వెలువడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే అంశంపై వివరణ కోరిన పత్రికా ప్రతినిధితో శేరిలింగంపల్లి టౌన్‌ప్లానింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) సురేందర్ రెడ్డి మాట్లాడిన తీరుపై కూడా స్థానికంగా చర్చ జరుగుతోంది. స్థానికుల ఫిర్యాదుల ఆధారంగా నిర్మాణాలపై వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు పత్రికా ప్రతినిధి అధికారులను సంప్రదించినట్లు సమాచారం. గతంలో ఇన్‌చార్జ్ ఏసీపీని సంప్రదించగా నిర్మాణాలకు నోటీసులు జారీ చేశామని చెప్పినట్లు ప్రతినిధి పేర్కొన్నా రు. అనంతరం ప్రస్తుత ఏసీపీ బాధ్యతలు స్వీకరించిన సమయంలో వివరణ కోరగా, తాను కొత్తగా బాధ్యతలు చేపట్టానని, విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు తెలిపారు. అయితే కొద్దిరోజుల అనంతరం నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న స్థానికుల ఫిర్యాదుల నేపథ్యంలో మళ్లీ అధికారులను సంప్రదించి నట్లు ప్రతినిధి తెలిపారు. సంబంధిత టీపీఓను ప్రశ్నించగా పనులు నిలిపివేశామని చెప్పినప్పటికీ, క్షేత్రస్థాయిలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు.

### "అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించొద్దు" అన్నారా?

ఇదే విషయంపై ఏసీపీని మరోసారి వివరణ కోరగా, "అక్రమ నిర్మాణాలపై మమ్మల్ని ప్రశ్నించొద్దు.. ఏదైనా ఉంటే ప్రజా సమస్యలపై రాయండి" అనే భావనలో సమాధానం ఇచ్చినట్లు పత్రికా ప్రతినిధి వెల్లడించారు. అలాగే తన పరిధిలో అనేక పనులు ఉన్నాయని, సర్కిల్ మొత్తాన్ని తానే పర్యవేక్షించాల్సి ఉంటుందని అధికారి చెప్పినట్లు తెలిపారు. అయితే ఈ వ్యాఖ్యలపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందిన నిర్మాణాల అంశాన్ని పత్రికలు ప్రస్తావించడం కూడా ప్రజా సమస్యలపైనే కదా? అని వారు ప్రశ్నిస్తు న్నారు. నివాస ప్రాంతాల్లో వాణిజ్య కార్యకలాపాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపడుతున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో వాస్తవ పరిస్థితిని అధికారికంగా వెల్లడించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని పేర్కొంటున్నారు.

### ప్రైవేటు స్థలం అంటే నిబంధనలకు మినహాయింపా?

నిర్మాణం జరుగుతున్న స్థలం ప్రైవేటు వ్యక్తికి చెందినదా కాదా అన్నది ఒక అంశమైతే, ఆ స్థలంలో చేపడుతున్న నిర్మాణాలకు సంబంధిత అనుమతులు ఉన్నాయా? అనుమతించిన వినియోగానికి అనుగుణం గానే నిర్మాణం జరుగుతోందా? భవన నిర్మాణ నిబంధ నలు పాటిస్తున్నారా? వాణిజ్య కార్యకలాపాలకు అవసరమై న అనుమతులు ఉన్నాయా? అనేవి పరిశీలించాల్సిన అంశాలని స్థానికులు అంటున్నారు.ప్రైవేటు స్థలంలో నిర్మాణం జరుగుతోందనే కారణంతో ప్రభుత్వ నిబంధనలు వర్తించవని భావించడం సరికాదని వారు పేర్కొంటున్నారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరిగితే సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

### ఫిర్యాదులు, కథనాలున్నా చర్యలు ఎక్కడ?

నల్లగండ్ల హుడా కాలనీకి చెందిన స్థానికులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ నిర్మాణాలపై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినట్లు చెబుతున్నారు. ఫిర్యాదుల ఆధారంగా పత్రికల్లోనూ వరుసగా కథనాలు ప్రచురితమైనప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నోటీసులు జారీ చేశామని అధికారులు చెబుతున్నట్లయితే, నిబంధనలకు విరుద్ధంగా పనులు కొనసాగుతున్నాయా? అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో అధికారులు తనిఖీ చేసి స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

# మేడిపల్లిలో భర్త హత్య కేసు ఛేదన

(1వ పేజీ తరువాయి)

వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడి కుమారుడు మరి యు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశా రు. పోస్టుమార్టం నివేదిక (ప్రాథమిక), వైద్యుల అభిప్రా యం, సంఘటనా స్థల పరిశీలన మరియు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఎలాంటి రోడ్డు ప్రమాదం జరగలేదని పోలీసులు నిర్ధారించారు. దీంతో అనుమానంతో నింది తురాలిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా అసలు నిజం బయటపడింది. భర్త తన ను, పిల్లలను నిత్యం మాన సిక వేధనకు గురిచేస్తుండ టంతోనే తానే స్వయంగా చీరతో కట్టి, కర్రతో కొట్టి హత్య చేసినట్లు నిందితురా లు అంగీకరించింది. ఆమె చూపిన ప్రదేశం నుండి మృతుడిని దాడికి ఉప యోగించిన కర్రను, చేతులు కట్టడానికి వాడిన చీరను సాక్షుల సమక్షంలో పోలీసు లు స్వాధీనం చేసు కున్నా రు.ఈ కేసులో సేకరిం చిన పక్కా సాక్ష్యాధారాల ఆధా రంగా.. ఐపీసీ సెక్షన్ 106 (1) బీఎన్ఎస్ (రోడ్డు ప్రమాదం) నుంచి, హత్య కేసుకు సంబంధించిన సెక్షన్ 103(1), 238 బీఎన్ఎస్ కింద కేసులు మార్చడం జరిగింది. నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.

# ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన ఫొటోకు అవార్డు పొందిన ఫోటోగ్రాఫర్లు దుర్గారావు, శ్రవణ్ కుమార్, మాచర్ల నాగేశ్వరావులను శాలువాతో ఘనంగా సన్మానం చేసిన టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు: ఎర్ర యాకయ్య



**కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు17 (వన్ నేషన్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ కాలనీలో తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూస్ ఫోటో కాంపిటీషన్-2026లో కూకట్పల్లి ఫోటో జర్నలిజం ప్రతిభ చూపిన దక్కన్ క్రానికల్ ఫోటో జర్నలిస్ట్ దుర్గారావు, నమస్తే తెలంగాణ జర్నలిస్ట్ శ్రవణ్ కుమార్, ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ మాచర్ల నాగేశ్వరావుకి రాష్ట్ర స్థాయి అవార్డులు వరించిన సందర్భంగా సోమవారం రోజు కూకట్పల్లి ప్రెస్ క్లబ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శి (జనరల్ సెక్రటరీ) నాగుల అంజిబాబు అభినందించి, శాలువాతో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యాకయ్య మాట్లాడుతూ పుట్ పాతుల మీద విధి వ్యాపారుల బ్రతుకులనూ ఎత్తిచూపుతూ తీసిన ఫోటోలకు ఈ గుర్తింపు లభించిందని, ప్రజా సమస్యలను బ్రతుకు చిత్రాలను వెలుగులోకి తెచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయడం ఎంతో సంతృప్తినిచ్చే విషయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి సీనియర్ జర్నలిస్ట్ రామారావు, సూర్య దినపత్రిక ఫోటో జర్నలిస్ట్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# చెకుముకి పోటీలను విజయవంతం చేయండి

**- ప్రధానోపాధ్యాయురాలు శకుంతుల**




**ఎమ్మిగనూరు, ఆగస్టు 17 (వన్ నేషన్):** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ సంబరాలలో భాగంగా నిర్వహించే చెకుముకి పోటీల గోడ పత్రికలను ఎమ్మిగనూరు లోని ఎమ్మెస్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శకుంతల , జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్ సోమవారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శకుంతల ,ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న చెకుముకి పోటీలు విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని, కుతూహలాన్ని కలిగిస్తాయని అలాగే ఈ పోటీలు విద్యార్థులలో సృజనాత్మకత,పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని తెలియజేశారు. పాఠశాల స్థాయి చెకుముకి పోటీలు ఈనెల 27న నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీ పరీక్షలు రాయడానికి ఉన్నత పాఠశాలలోని 8,9,10 తరగతుల విద్యార్థులు అర్హులని పోటీ పరీక్షలు తెలుగు ,ఆంగ్ల మాధ్యమం తో కూడిన ఒకే ప్రశ్న పత్రంలో ఉంటాయని 8,9,10వ తరగతి పాఠశాల స్థాయి విజేతలు సెప్టెంబర్ 11న నిర్వహించే మండల స్థాయికి అర్హత సాధిస్తారని, మండల స్థాయి పోటీ పరీక్షలు సెప్టెంబర్ 11న మండల కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని,ఈ మండల విజేతలు జిల్లా స్థాయికి ,జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయికి అర్హత సాధిస్తారని, నవంబర్ నెలలో నిర్వహించే రాష్ట్రస్థాయి చెకుముకి పోటీల తో సైన్స్ సంబరాలు ముగుస్తాయని తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న ఈ పోటీలు జయప్రదం అయ్యేటట్లు ఆయా, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అలాగే సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఈ చెకుముకి పోటీలలో పాల్గొనేటట్లు చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు రుద్రముని, శంకరయ్య,ఆజాద్ పాల్గొన్నారు.

# 'తుంగభద్ర నదికి నీరు విడుదల చేయాలి



**నందవరం ఆగస్టు 17 ఎం. బాలకృష్ణ (వన్ నేషన్):** వర్షాభావ పరిస్థితులు కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం, అధికారులు తక్షణమే తుంగభద్ర నదికి నీరు విడుదల చేయాలని వైసీపీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి గద్దం లక్ష్మి నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సోమవారం తహసీల్దార్ అబ్దుల్ వహాబ్ కు నీటి విడుదలపై వినతిపత్రం అందించారు.అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ తుంగభద్ర డ్యామ్ నుండి నదికి నీరు విడుదల చేసిన కర్ణాటక రాష్ట్రంలోని రైతులు నీటిని వాడుకుంటున్నారు. నీరు ఆంధ్రకు చేరేలా ప్రభుత్వం,అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఆంధ్ర రైతులు వర్షాలు లేక నదీతీర గ్రామాల్లో పంటలు సాగు చేయలేకపోతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని డ్యామ్ నుండి అధికంగా నీటి విడుదల చేయించి, ప్రత్యేక బలగాలతో గస్తీ ఏర్పాటు చేసి ఆంధ్ర లోని తుంగభద్ర తీరం రైతులని ఆదుకోవాలని వారు కోరారు.కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి రైతులను ఆదుకోవాలి లేదంటే రైతులకు మద్దతుగా వైసీపీ పోరాటం చేస్తుందన్నారు.కార్యక్రమంలో వైసీపీ నేతలు,రైతులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష మరియు జరిమానా



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 17 (వన్ నేషన్):** పోక్సో కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.3 వేల జరిమానా విధిస్తూ ఎల్‌బీనగర్‌లోని రంగారెడ్డి జిల్లా ఫాస్ట్‌ట్రాక్ స్పెషల్ కోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. నాగోల్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 405/2025, బీఎన్ఎస్ సెక్షన్ 78, పోక్సో చట్టంలోని సెక్షన్ 11 రెడ్ విత్ 12 కేసులో నిందితుడు లిప్పు రాకేష్ (24)ను కోర్టు దోషిగా నిర్ధారించింది. నిందితుడికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.3,000 జరిమానా విధించింది. బాధితురాలికి రూ.50,000 పరిహారం అందించాలని ఆదేశించింది. ఈ కేసులో నాగోల్ ఎస్ఐ పి. శివ నాగ ప్రసాద్ దర్యాప్తు చేపట్టారు. అదనపు పీపీలు శోభారాణి, పి. సత్యనారాయణ ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు. కేసు విచారణలో నాగోల్ పోలీస్‌స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ రాజు, సమన్స్ కానిస్టేబుల్ వెంకటేష్, ఏఎస్ఐ పి. శోభ సహకరించారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై నీలినీడలు..

**- ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బి ఆర్ ఎస్ శ్రేణుల భారీ నిరసన - హామీల అమలులో రేవంత్ సర్కార్ విఫలమైందంటూ మంద సంజీవరెడ్డి మండిపాటు**



**మేడ్చల్/మేడిపల్లి /ఆగష్టు 17/వన్ నేషన్ :** తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డల వివాహాలకు కొండంత అండగా నిలిచిన 'కళ్యాణ లక్ష్మి' మరియు 'షాదీ ముబారక్' పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా నిలిపివేసే ప్రయత్నం చేస్తోందని BRS నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సంక్షేమ పథకాలను ఎలాంటి కోతల్లేకుండా యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మేడిపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు బోడుప్పల్, పీర్జాదిగూడ దీ=ా ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో బోడుప్పల్ దీ=ా పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, పీర్జాదిగూడ BRS పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి, అలాగే రెండు ప్రాంతాల మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ వారు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ నాయకత్వంలోని దీ=ా ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు ఒక అన్నలా, మేనమామలా నిలిచి రూ. 1,16,116 ఆర్థిక సహాయాన్ని విజయవంతంగా అందించినట్లు గుర్తుచేశారు. తాము అధికారంలోకి వస్తే రూ. 1,16,116 ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో స్పష్టమైన హామీ ఇచ్చారని, కానీ నేడు ఆ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తూ, ప్రభుత్వ తరఫున సరైన వాదనలు వినిపించకుండా తాత్సారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను, ఆడబిడ్డలను మోసగిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్ తీరు మార్చుకుని, కళ్యాణ లక్ష్మి పథకాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని మరియు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలోనే ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్, పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్లు, స్థానిక BRS నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ తీరును తీవ్రంగా నిరసించారు.

# ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయ కుల తీవ్ర నిరాకరణ..

**-ప్రజల్లో నిరంతరం ఉండే నాయకులపై నిరాధార ఆరోపణలు తగవని హితవు...**



**మేడ్చల్/మేడిపల్లి /ఆగష్టు 17/వన్ నేషన్:** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వజ్రెష్ యాదవ్‌పై మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చేసిన ఆరోపణలను కాంగ్రె స్ పార్టీ నాయకులు తీవ్రం గా ఖండించారు. పీర్జాది గూడలోని బండి కన్వెన్షన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జలందర్ రెడ్డి, పోచారం డివిజన్ అధ్యక్షులు కర్రె రాజేష్, మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములు, దర్గా దయాకర్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. వజ్రెష్ యాదవ్ గతంలో ఉప సర్పంచ్‌గా, సర్పంచ్‌గా ప్రజలకు సేవ చేసిన వ్యక్తి అని గుర్తుచేశారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, ఎప్పు డూ ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడు తున్న నాయకుడని తెలిపా రు.ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని, ఒకవేళ ఏవైనా విషయాలపై అభిప్రాయాలు ఉంటే వాస్తవాలు పరిశీలించు కోవాలని నాయకులు పేర్కొన్నారు. రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యం లో సహజమే అయినప్ప టికీ, ప్రజా ప్రతినిధులపై వ్యక్తిగతంగా నిరాధార ఆరోపణలు చేయడం సముచితం కాదని వారు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో రంజిత్ కుమార్ రెడ్డి, ముదిగొండ రమేష్, బలరాం, యాసారం నాగేష్, మోహన్ కుమార్, సుదర్శన్ రెడ్డి, మహ్మద్ మజర్, బర్ల నాగరాజు, మణిరం నాయక్, జయంద ర్, రాజ రాజు, మహేష్ గౌడ్, సోమయ్య, శ్రీను నాయక్, సాయిరాం గౌడ్, బొల్లగిరి నాగరాజు, శరత్ గౌడ్, కపిల్, దుర్గ, తండా పరమేశ్వరి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో సరికొత్త షాపింగ్ వండర్..

(1వ పేజీ తరువాయి)

పీ హెచ్ టి మార్కెట్‌ను వినూత్నంగా తీర్చిదిద్దారు."ఉత్పత్తిదారుల నుంచి నేరుగా వినియోగ దారులకు" అనే నినాదంతో దీన్ని అభివృద్ధి చేశారు. మధ్య వర్తుల ప్రమేయం ఉండదు కాబట్టి, ఎక్కడా లేని విధంగా హోల్‌సేల్ మరియు సరసమైన ధరలకే సరికొత్త ఫ్యాషన్ వస్త్రాలు నేరుగా కస్టమర్ల చేతికి అందుతాయి. చీరల లోకం: అద్భుతమైన పట్టు చీరలు, నిత్యం ట్రెండ్‌లో ఉండే ఫ్యాన్సీ చీరలు, మృదువైన కాటన్ చీరలు. హ్యాండ్లూమ్స్ & ట్రెడిషనల్: ప్రత్యేక చేనేత ఉత్పత్తులు, స్వచ్ఛమైన ఖాదీ వస్త్రాలు. మెన్స్ & ఉమెన్స్ వేర్: అత్యాధునిక డిజైన్లతో కూడిన ఉమెన్స్ వేర్, మెన్స్ కోసం ప్రీమియం షూటింగ్స్ & షర్టింగ్స్. కిడ్స్ & ఫ్యామిలీ: చిన్నారుల కోసం క్యూట్ అండ్ కంఫర్టబుల్ కిడ్స్ వేర్. అనుబంధ సేవలు: హౌజరీ, ఎక్స్‌క్లూజివ్ టైలరింగ్, మ్యాచింగ్ సెంటర్లు, మరియు ఆకర్షణీయమైన మగ్గం వర్క్ ఆభరణాలు & హోమ్ నీడ్స్: అందమైన ఫ్యాన్సీ జ్యువెల రీ, మెరిసే బంగారు ఆభర ణాలు, ఇల్లును సుందరంగా తీర్చిదిద్దే హోమ్ ఫర్నిషింగ్స్ మరియు హ్యాండ్‌క్రాఫ్ట్స్. షాపింగ్ అంటే కేవలం బట్టలు కొనడమే కాదు.. కుటుంబంతో కలిసి సంతోషంగా గడిపే ఒక మంచి అనుభూతి. ఈ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో పీహెచ్ టి మార్కెట్ మేనేజింగ్ పార్ట్‌నర్స్ గడ్డం వెంకటేష్, గుజ్జ సత్యం, వనం నరసింహ, గోపిక కృష్ణ, చిరందాస్ ధనుంజయతో పాటు పలువురు ప్రముఖ వ్యాపారవేత్తలు, వస్త్ర రంగ ప్రతినిధులు, షాపు యజ మానులు మరియు భారీ సంఖ్యలో షాపింగ్ ప్రియు లు, అభిమానులు పాల్గొ న్నారు. ఈ వీకెండ్‌లో లేదా రాబో యే షాపింగ్ కోసం మీ కుటుంబం తో కలిసి ఉప్పల్ లోని 'పి హెచ్ టి మార్కెట్' ను సందర్శించండి.. సరికొత్త ట్రెండింగ్ డిజైన్లను సొంతం చేసుకోండి!

# స్కేటర్ల అఫిలియేషన్ సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటా

**ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**




**ఎల్బినగర్ ప్రతినిధి, ఆగస్టు 17 (వన్ నేషన్):** ఎల్బినగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం ఏ టైప్ క్వార్టర్స్ దగ్గర వనస్థలి స్కేటింగ్ రింక్ (చెఫ్ క్వెస్ట్) వేదికగా నిర్వహించిన రోలర్ ఢ ఇన్‌లైన్ హాకీ 2వ ఇండిపెండెన్స్ కప్-2026 క్రీడా స్ఫూర్తితో అత్యంత వైభవంగా ముగిసింది.

ఈ ముగింపు కార్యక్రమానికి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రాజగోపాల్,సంయుక్త కార్యదర్శి జి.అజయ్ అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ స్కేటర్ల క్రమశిక్షణ,క్రీడా స్ఫూర్తిని అభినందించారు.అలాగే స్కేటర్లు,తల్లిదండ్రుల చిరకాల కోరిక అయిన టి.ఆర్.ఎస్.ఎ అఫిలియేషన్ సమస్య పరిష్కారానికి తాను వ్యక్తిగతంగా చొరవ తీసుకుని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ సోనీ బాల దేవి ని కలిసి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సాంకేతిక కమిటీ ఛైర్మన్ శ్రీ సత్య,ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖురేషి, వట్టి శ్రీను, ముస్తఫా,అహ్మద్,అఫీజ్, సిద్ధిక్, కోమల్,ఆకాష్ సేవలను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా నిర్వహణ కమిటీ సభ్యులు సాయి (రాజు), వంశీ కృషిని కొనియాడారు.ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేసిన స్కేటర్లు, తల్లిదండ్రులు, కోచ్‌లు,తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధికారులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో టంగుటూరి నాగరాజు ఛైర్మన్,నిర్వహణ కమిటీ తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎస్‌సి యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్న ప్రస్తుత ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

**- అభినందనలు తెలియజేసిన హెచ్ ఎస్ సి యూనివర్సిటీ ఛైర్మన్ బిషప్ డాక్టర్ ఆనంద్ - ఆనందం వ్యక్తం చేసిన నియోజకవర్గ ప్రజలు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషి**



**హైదరాబాద్, ఆగస్టు 17 (వన్‌నేషన్):** సికింద్రాబాద్ ఆమ్ శ్రీ బిల్డింగ్ ఫోర్త్ ఫ్లోర్ లో హెచ్ ఎస్ సి యు టి లాజికల్ యూనివర్సిటీ ఛైర్మన్ బిషప్ డాక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో వరల్డ్ ఐకాన్ అవార్డ్స్ 2026, అందజేయడం జరిగింది సమాజం కోసం కృషి చేస్తున్న పలువురు సంఘ సేవకులను, కళాకారులను, సంగీత దర్శకులను, గాయని గాయకులను, సామాజికవేత్తలను గుర్తించి వరల్డ్ ఐకాన్ అవార్డ్స్ 2026 అందజేయడం జరిగింది హెచ్ ఎస్ యు ఛైర్మన్ బిషప్ డాక్టర్‌ఆనంద్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా సమాజం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రస్తుత ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కు హెచ్ సి యు యూనివర్సిటీ గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగిందని తెలియజేశారు సమాజంలోని గొప్ప వారిని గుర్తించి వరల్డ్ ఐకానిక్ అవార్డ్స్ డాక్టర్స్ ప్రధానం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ హెచ్ ఎస్ సి యు యూనివర్సిటీ కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. డాక్టర్ అబ్రహం మాట్లాడుతూ ఐ సి ఎం స్పేస్ జాబ్ బిజినెస్ మీట్ వన్ అండ్ ఆల్ ,హెచ్ ఎస్ యు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించామని ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొని వారి ఉత్పత్తులను ప్రదర్శించడం జరిగిందని తెలియజేశారు ఐకాన్ అవార్డ్స్, డాక్టరేట్స్ అందుకున్న వారందరికీ అభినందనలు తెలియజేశారు కార్యక్రమంలో హెచ్ ఎస్ యు కమిటీ సభ్యులతో పాటుగా ముఖ్య అతిథులుగా ఆర్చ్ బిషప్ భాస్కర్ రెడ్డి, కంపెనీ ప్రతినిధులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి

(1వ పేజీ తరువాయి)



చేస్తాం. ఒక్కో ఆసుపత్రికి ఒక్కో డైరెక్టర్ ను నియమించి పర్యవేక్షిస్తాం. కార్పొరేట్ తరహాలో ఆసుపత్రుల నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లు ఉండేదుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తాం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనంగా సమయాన్ని కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ప్రోత్సహకాలను అందిచేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నా. పేదలకు వైద్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం ఉంది.. మా రేవంతన్న ఉన్నాడు అనేలా ప్రజలకు నమ్మకం కలిగించండి. మేం టిమ్స్ ను ప్రారంభిస్తామని చెప్పగానే కొందరు పగటి వేషగాళ్లల్లా వచ్చి తిరిగి పోతున్నారు. కేటీఆర్ వచ్చి ఇది తామే కట్టామని చెప్పి వెళ్లారు. వెనక ఉన్న మెంటల్ హాస్పిటల్ కు వెళ్లి పేషంట్లకు టిమ్స్ లు కట్టింది నేనే నన్ను గుర్తుపట్టలేదా అని కేటీఆర్ అడిగాడట. అక్కడ ఉన్న రోగి ఊకో బిడ్డా నేను కూడా మొదట్లో అలాగే మాట్లాడేవాడిని.. రాను రాను వాడే తగ్గిపోతది అని చెప్పాడట.. మీరు కడితే పదేళ్లలో ప్రారంభించడానికి సమయం దొరకలేదా? మీ కుటుంబమే అధికారంలో వున్నపుడు ఎందుకు రిబ్బన్ కట్ చేయలేదు? మీరు ఎర్రవెల్లి, జన్వాడ, మొయినాబాద్, శంకర్ పల్లి ఫామ్ హౌసులు నిర్మించుకునేందుకు ఒక్క క్షణం కూడా ఆలస్యం కానివ్వలేదు. కానీ పేదలకు వైద్యం అందించే ఆసుపత్రులు పూర్తి చేయాలని ఆలోచన రాలేదా? ఇకనైనా ఆత్మ పరిశీలన చేసుకోండి.. నియోజకవర్గానికో పది, 20 కోట్లు ఖర్చు చేసి సేవ చేస్తే మీ పాపాలు కొంతైనా తగ్గుతాయి. కానీ అబద్ధపు ప్రచారాలతో ఏదో చేయాలనుకుంటే ప్రజలు నమ్మరు. కెసీఆర్, కేటీఆర్ 2034 వరకు మారకూడదని, ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా. వాళ్లు అబద్ధాలు చెప్పడం మానసంత కాలం నేను ఇలాగే నిజాలు చెబుతూనే ఉంటా.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.